

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం 9-3-2026 పేజీ :12




# ఆదిలాబాద్, ఇచ్చోడలో రూ 50 కోట్లతో స్త్రీల క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 8, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో అంతర్జాతీ య మహిళా దినోత్సవం స్త్రీల ఆత్మగౌరవానికి ప్రాధాన్యత ఇస్తూ సంస్థ ఆధ్వర్యంలో ఘ నంగా కార్యక్రమం చేపట్టారు. ఇండియా ఆయిల్ కార్పొరేష న్ ఐఓసిఎల్, సిఎస్ ఆర్ నిధులతో ఇచ్చోడ, ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రులకు సర్వై కల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ లను అం దజేశారు. కార్పొరేట్ సంస్థ ద్వారా 50 కోట్ల రూపాయల సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ తో ఈ సామాజిక కార్యక్రమా లను చేపట్టారు. ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ చొరవతో ఈ నిధులు జిల్లాకు కేటాయిం చబడ్డాయని సంస్థ ప్రతినిధు లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎంపీ గోడం నగేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కార్పొరేట్ సంస్థల కు సం బంధించిన సామాజిక బాధ్య త నిధులను జిల్లాలో మహిళ ల ఆత్మ గౌరవం, వైద్యం కొర కు కేటాయించడం అభినంద నీయమని, జిల్లాలో మహిళల కు ఉపయోగపడేలా ఈ నిధు లతో గదులను, బ్రెస్ట్ క్యాన్స ర్ స్క్రీనింగ్ యూనిట్ లను అందుబాటులో వచ్చేలా కృషి చేసిన సన్ చారిటబుల్ ట్రస్ట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎంపీ గోడం నగేష్, సన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అశోక్ ముస్తాపు రే, డిఎం &డిఎచ్ ఓ నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ , ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మార్చి 8 ని ఒక వేడుకగా కా దు ఒక పోరాట దినంగా మార్చుకుందాం

## ఈ ఓ డబ్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జ్యోతి టిపిటిఎఫ్ అద్వర్యంలో ఘ ణంగా అంతర్జా తీయ శ్రామిక మహిళ పోరాట దినోత్సవం

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 8, (ప్రజా జ్యోతి) :** మార్చి 8ని ఒక వేడుకోగా కా కుండా ఒక పోరాట దినంగా మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జ్యోతి అన్నారు. టిపిటిఎఫ్ ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆ ధ్వర్యంలో స్థానిక డైట్ కళాశా ళలో అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా పిఓడబ్లు రాష్ట్ర) కార్యవర్గ స భ్యులు జ్యోతీహజిరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి న కార్యక్రమంలో జ్యోతి మా ట్లాడుతూ మార్చి 8 ని కోంత మంది వేడుకగా మార్చుకుం టున్నారని ఇది పూలతో భ హుమతులతో శుభాకాంక్షల తో ముగిసె రోజు కాదని శ్రా మిక మహిళలు తమ వీరోచి త పోరాట తెగువ దైర్య సహ సాలతో శ్రమ దోపిడి అనిచివే తలకు వ్యతిరేఖంగా ఉధ్య మించి హక్కులు సాదించుకు న్నరోజు అని అనేకమంది మ హిళల త్యాగాల పలితమని అన్నారు. అదే స్పూర్తి తో నే డు సమాజంలో జరుగుతున్న అన్నిరకాల అణిచి వేత అత్య చారాలు దోపిడికి వ్యతిరే ఖం గామహిళలు పోరా డాలని మ హిళ ఉద్యమం కేవలం సమ స్యలను గుర్తించడంతో అగి పోవడం సరికాదని, అన్ని ర కాల సమస్య లపై మహిళలు ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం మా వల ఎం ఈ ఓ సరోజ, జిసిడి ఓ సెక్టోరియల్ అదికారి ప్ర త్యూష, ప్రముఖ కవయిత్రీ, శైలజ, మహిళ నాయకులు సంధ్య రాణి, టి పి టి ఎఫ్ ఇల్లా బాద్యులు మేతే శ్రీనివా స్, బి. వృకొదర్ రామేశ్వర్, జ్ఞానేశ్వర్, సాయికాంత్ కిషో ర్, తదితరులు పాల్గొన్నారు.



పెద్ద సంఖ్యలో హాజరైన ముస్లింలు, మత పెద్దలు

## కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యం లో

# ఇఫ్తార్ విందు

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 8, (ప్రజా జ్యోతి)

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం పాటించే ముస్లిం లకు ఆదిలాబాద్ కాంగ్రెస్ పా ర్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీని వాస రెడ్డి ఇఫ్తార్ విందుతో ఉపవాస దీక్షను విరమింప చే శారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయం ప్రజాసేవాభవన్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు పట్టణంలోని ముస్లీం మత పెద్దలు, మైనారిటీ నా యకులు కంది శ్రీనివాస రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వారందరిని కంది శ్రీనివాస రెడ్డి సాదరంగా స్వాగతించారు. ఇఫ్తార్ ప్రార్ధ నల అనంతరం ముస్లీం మత పెద్దలకు, నాయకులకు తన చేతితో ఖర్జూరం తినిపించా రు. రోజంతా ఉపవాసం ము గిసిన తర్వాత కుటుంబ స భ్యులు, స్నేహితులతో కలిసి చేసే ఇఫ్తార్ విందు ఆధ్యాత్మి కతతో పాటు సామాజిక ఐక్య తను కూడా చాటుతుందని కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. పరస్పర సహకారం, సోదర భావం వంటి విలువలను గు ర్తు చేసే ఒక పవిత్ర సంప్రదా యమన్నారు. అందరికి ముం దస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండా రి అనూష, వైస్ చైర్మన్ మహ్మా ద్ రోహిత్ , ఎమ్ ఐ ఎమ్ ప్రెసి డెంట్ నజీర్,ఆత్మ చైర్మన్ సం తోష్ రావు , డీసీసీబీ మాజీ చై ర్మన్ అడ్డి భోజ రెడ్డి , రామ్ దాస్ నాక్లె ముస్లీం మత పెద్ద లు, మైనారిటీ నాయకులు త దితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం

**పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించడమే లక్ష్యం**

**మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**



**మంచిర్యాల, మార్చి 8 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లి అంబేద్కర్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన మెగా మెడికల్ క్యాంప్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి మెడికల్ క్యాంపులు మరింతగా నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఈ క్యాంపులో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఇదీనిలో భాగంగా మంత్రి వివేక్ వెంకటస్వామి కూడా కొన్ని వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**ఎ.ఎం.సి చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ**



**జన్నారం,మార్చి 8(ప్రజాజ్యోతి) :** విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అని ఎ ఎమ్ సి ఛైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, ఎమ్ ఈ వో ఎన్. విజయ్ కుమార్ అన్నారు.జన్నారం మండలం లోని రేండ్లగూడెం ఎమ్ పి యు పి ఎస్ పాఠశాలకు దిక్సూచి ఫౌండేషన్ రూపకర్త భూముల రంజిత్ కుమార్ ఒక కంప్యూటర్ , రెండు ల్యాప్ టాప్ లను విరాళంగా అందజేశారు. శనివారం నాడు పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, ఎమ్ ఈ వో నడిమెట్ల విజయ్ కుమార్, రేండ్లగూడ సర్పంచ్ అల్లం మాధవి రవి ముఖ్య అతిథులుగా హాజరై కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థులకు దిక్సూచి ఫౌండేషన్ వాలంటీర్లు ప్రతీ శనివారం నాడు జూమ్ అలాగే యూ ట్యూబ్ ద్వారా లైవ్ లో తరగతులు నిర్వహిస్తారని తెలిపారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలను చాలా పటిష్టంగా తయారయ్యాయని, అందుకే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలు చేర్పించడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు అన్ని విషయాలలో అన్ని రంగాల్లో ముందుంటున్నారని, ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన కూడా చాలా బాగుంది అని అన్నారు. ప్రతి సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే టాప్ లో నిలుస్తున్నారు, తల్లిదండ్రులు గమనించాలి అని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని ఇరువురు అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. కిషన్, జె. విమల, జి. సుజాత, జి. శ్రీలత , ఎమ్. నర్సయ్య, ఎమ్. మంజుల , జి. రోజా ,మండలం లోని ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు సమాజానికి స్థిరమైన స్థంభం: సాహేరా బానూ"

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 8 ప్రజా జ్యోతి :** కుమురం భీమ్ ఆసిఫాబాద్, తెలంగాణ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ అధ్యక్షురాలు ూవ్. ణతీ. సాహేరా బానూ మహిళల సాధికారత, సమానత్వం, హక్కుల పరిరక్షణపై తాము కట్టుబడి ఉంటామని తెలిపారు. ఆమె మాట్లాడుతూ, "మహిళలు ఒక శక్తివంతమైన, ప్రగతిశీల సమాజానికి మౌలిక స్థంభం. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో, మహిళల హక్కులను రక్షించడానికి, సమానత్వాన్ని ప్రమోట్ చేయడానికి, ప్రతి మహిళ తన స్వప్నాలను సాధించడానికి సహకరించడానికి మన కట్టుబాటును పునరుద్ధరిద్దాం" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ విభాగం ఉపాధ్యక్షుడు, మోహద్ మొయిన్ అహ్మద్ ఖాన్ కూడా మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు ప్రభుత్వ ఐటీఐ / ఏటీసీ మంచిర్యాలలో షార్ట్ టర్మ్ కోర్సుల ప్రారంభోత్సవం



**మంచిర్యాల, మార్చి 8 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ / ఏటీసీ లో నిర్వహించనున్న షార్ట్ టర్మ్ కోర్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించబడనుందని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ వై. రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల ఎమ్మెల్యే, సివిల్ సప్లై చైర్మన్ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ లు హాజరై షార్ట్ టర్మ్ కోర్సులను అధికారికంగా ప్రారంభించనున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ అధికారులు, అధ్యాపకులు, శిక్షణార్థులు,ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఈ షార్ట్ టర్మ్ కోర్సులు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. అభిరుచి ఉన్న వారు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ వై. రమేష్ కోరారుద

# పటేల్ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో పాలీసెట్ మోడల్ గ్రాండ్ టెస్ట్ 2026 విజయవంతం

**నీరటి రామ్ ప్రసాద్ పటేల్, రాష్ట్ర అధ్యక్షుడు, పీవీవైఎస్ తెలంగాణ**



**మంచిర్యాల, 8 మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాలో పదవ తరగతి విద్యార్థుల ప్రతిభను పరీక్షించేందుకు పటేల్ విద్యార్థి యువజన సంఘం (పీవీవైఎస్) తెలంగాణ ఆధ్వర్యంలో సృష్టి ఇన్స్టిట్యూట్ మద్దతుతో ఆదివారం నిర్వహించిన పాలీసెట్2026 మోడల్ గ్రాండ్ టెస్ట్ విజయవంతంగా నిర్వహించి నట్లు పీవీవైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ తెలిపారు. ఈ పరీక్షకు సుమారు 200 మంది విద్యార్థులు హాజరై తమ ప్రతిభను పరీక్షించుకున్నారన్నారు. రాబోయే పాలీసెట్ ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఈ మోడల్ టెస్ట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. పరీక్షను క్రమబద్ధంగా నిర్వహించడంలో నిర్వాహక కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాబోయే పాలీసెట్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పీవీవైఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ పటేల్, తిరుపతి పటేల్, ఆశిష్ కుమార్, విజ్ఞేష్, ఉదయ్ పటేల్తో పాటు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్యాస్ ధరల పెంపుపై కేంద్రానికి వ్యతిరేకంగా సీపీఎం నిరసన

**సామాన్యులపై భారమైన గ్యాస్ ధరలు: సీపీఎం మండిపాటు**

**ఆసిఫాబాద్‌లో గ్యాస్ ధరల పెంపుపై సీపీఎం ఆందోళన**

**గ్యాస్ ధరల పెంపు వెంటనే రద్దు చేయాలి: కుశన్ రాజన్న**



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 8 ప్రజా జ్యోతి :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల వంట గ్యాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ప్లే కార్డులతో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. గృహ వినియోగ గ్యాస్‌పై రూ.60, కమర్షియల్ గ్యాస్‌పై రూ.115 పెంపును ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి కుశన్ రాజన్న మాట్లాడుతూ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అనాలోచిత విదేశాంగ విధానాల వల్లే గ్యాస్ ధరలు పెరిగాయని విమర్శించారు. ఇజ్రాయెల్ , యునైటెడ్ స్టేట్స్ దేశాలకు మద్దతు ఇవ్వడం వల్ల ఇ రన్ తో సంబంధాలు దెబ్బతిన్నాయని, దాని ప్రభావం చమురు సరఫరాపై పడిందని పేర్కొన్నారు. అలాగే రష్యా నుంచి రోజుకు 20 లక్షల బ్యారెళ్ల చమురు దిగుమతి చేసుకునే ఒప్పందాన్ని అమెరికా ఒత్తిడితో 10 లక్షలకు తగ్గించుకున్నారని ఆరోపించారు. సామాన్యులు, మధ్యతరగతి ప్రజలపై భారంగా మారుతున్న గ్యాస్ ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్, దుర్గం, దినకర్, జిల్లా కమిటీ సభ్యులు టికానంద్, నాయకులు కృష్ణమాచారి, సుధాకర్, రవి, రాజేందర్, ముంజం ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడి గ్రామంలో కుల బహిష్కరణ ఆరోపణలు

- రామగిరి లావణ్య కుటుంబం 7 ఏళ్లుగా సామాజిక ఒంటరితనంలోడ పోలీసులకు ఫిర్యాదు
- బార్బర్ షాప్ వివాదండ కుటుంబంపై కుల బహిష్కరణ ఆరోపణలు
- శుభకార్యాలకు పిలవడం లేదుడ కుల బహిష్కరణపై కుటుంబం ఆవేదన
- వాంకిడి ఘటన: కుల బహిష్కరణపై బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించింది

**ఆసిఫాబాద్ టౌన్ 8 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గ్రామానికి చెందిన రామగిరి లావణ్య (35) మరియు ఆమె భర్త వెంకటేష్ కుటుంబం గత ఏడు సంవత్సరాలుగా కుల బహిష్కరణకు గురవుతున్నట్లు ఆరోపిస్తున్నారు. ఈ కారణంగా తమ కుటుంబం సామాజికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని వారు తెలిపారు. చిన్న కారణం పెద్ద విభేదం కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, 2018లో వాంకిడి గ్రామంలో బార్బర్ షాప్ ప్రారంభించిన సమయంలో గ్రామ పెద్దలు షాప్‌లో రెండు కుర్చీలు మాత్రమే ఏర్పాటు చేయాలని సూచించారని తెలిపారు. అయితే వారు నాలుగు కుర్చీలు ఏర్పాటు చేయడంతో గ్రామ పెద్దలతో విభేదాలు ఏర్పడ్డాయని చెప్పారు. ఈ ఘటన తర్వాత తమ కుటుంబాన్ని సామాజికంగా దూరం పెట్టారని వారు ఆరోపిస్తున్నారు. శుభకార్యాల్లో పిలవడం లేదు లావణ్య తల్లి దేవకారి సుభాష్ మరియు ఇతర కుటుంబ సభ్యుల ప్రకారం, గత ఏడు సంవత్సరాలుగా గ్రామంలో జరిగే శుభకార్యాలు, వివాహాలు మరియు ఇతర కార్యక్రమాలకు తమ కుటుంబాన్ని పిలవడం లేదని చెప్పారు. గ్రామస్థులు తమతో మాట్లాడడం కూడా మానేశారని, ఈ పరిస్థితి వల్ల మానసికంగా తీవ్రంగా బాధపడుతున్నామని వారు తెలిపారు. వివాహం తర్వాత సమస్యలు లావణ్య 2016లో పెంచికల్పేట్ మండలానికి చెందిన వెంకటేష్‌ను వివాహం చేసుకున్నారు. అనంతరం వాంకిడి గ్రామంలో బార్బర్ షాప్ ప్రారంభించిన తర్వాత ఈ



వివాదం ప్రారంభమైందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. తాజాగా కూడా అవమానం ఇటీవల గ్రామంలో జరిగిన ఒక పెండ్లి వేడుకకు కూడా తమ కుటుంబాన్ని ఆహ్వానించలేదని వారు తెలిపారు. “మా పిల్లలు కూడా ఈ పరిస్థితి వల్ల బాధపడుతున్నారు. ఇలాంటి సామాజిక అవహేళనలు ఎవరికి ఎదురుకాకూడదు” అని కుటుంబ సభ్యులు అన్నారు. పోలీస్ దర్యాప్తు ఈ ఘటనపై బాధిత కుటుంబం వాంకిడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# బంగారు పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ

**మంచిర్యాల, 8,మార్చి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ సాయి కుంట చెరువు కట్టపై బంగారు పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఆదివారం భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 11వ డివిజన్ కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ దంపతులు మరియు గాయత్రితో, డివిజన్ పెద్ద మనుషులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల ఆధ్యాత్మిక భావాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షురాలు సురేఖమ్మ ల దివ్య ఆశీస్సులతో జరిగింది. ఈ భూమి పూజ కార్యక్రమంలో డివిజన్ పెద్దమనుషులు, మహిళా సోదరిమణులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్సీ బాలికల హాస్టల్‌లో ప్రత్యేక కార్యక్రమం

**మంచిర్యాల, 8, మార్చి (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఎస్సీ బాలికల హాస్టల్‌లో జిల్లా క్రీడా అధికారి జి. హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల ఉత్సాహాన్ని పెంపొందించేందుకు కెలో ఇండియా కోచ్ రాజేష్ మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ వంటి వినోదాత్మక క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడా అధికారి జి. హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు రాబోయే పరీక్షలను బాగా రాయాలని, మంచి నడవడికతో జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు పెన్నులు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్ కుటుంబ సమేతంగా హాజరై విద్యార్థినులను ప్రోత్సహించారు. విద్యార్థులు కష్టపడి చదివి రాబోయే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్‌తో పాటు క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణులు, అలాగే హాస్టల్‌లో సేవలు అందిస్తున్న వంటమనుషులు, సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమం విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు మహిళా సాధికారతకు ప్రేరణగా నిలిచింది. కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థినులు, స్థానికులు పాల్గొన్నారు.

# పోలీసు సేవల్లో మహిళల పాత్ర ప్రశంసనీయం

**-దండేపల్లి పోలీస్ స్టేషన్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

**-మహిళా కానిస్టేబుల్‌కు ఘన సన్మానం**



**దండేపల్లి, మార్చి 08 ప్రజాజ్యోతి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం దండేపల్లి పోలీస్ స్టేషన్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్లో విధి నిర్వహణలో ఉన్న మహిళా కానిస్టేబుల్ దివ్యను ఎస్సై తహసినోద్దీన్ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అందరి సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

**అన్ని రంగాల్లో మహిళలు మేటి: ఎస్సై**

ఈ సందర్భంగా ఎస్సై తహసినోద్దీన్ మాట్లాడుతూ, దేశ భద్రతతో పాటు సామాజిక, ఆర్థిక వృద్ధిలో మహిళల భాగస్వామ్యం ఎంతో కీలకమని కొనియాడారు. మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా నేడు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, పోలీస్ శాఖలో మహిళల సేవలు శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ప్రతి మహిళా తన హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి,మహిళా సిబ్బందిని గౌరవించుకోవడం మన బాధ్యతని, వారి సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.

# నియోజకవర్గంలో 99 రోజుల్లో ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం.

- మున్సిపాలిటీ రోడ్లను విస్తరిస్తాం
- పరిశుభ్రతకు ప్రాధాన్యం
- పెండింగ్ పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే, కలెక్టర్ వెల్లడి

**లక్షెట్టిపేట, మార్చి 8(ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో మంచిర్యాల నియోజకవర్గంలో 99 రోజుల్లో ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 14 నుంచి 15 ఏళ్ల లోపు బాలికలకు హెచ్పీవీ వాక్సిన్, 4, 10 వార్డ్ లలో పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారాల గురించి కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రభుత్వం ముందు చూపుతో బాలికలకు హెచ్ పీ వీ వాక్సిన్ ఉచితంగా అందజేయడం భవిష్యత్ లో బాలికలకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. రోగులకు ఆసుపత్రిలో వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా? అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం 10, 4 వార్డ్ లలో ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. త్రాగునీరు, పెన్షన్స్,పారిశుద్ధ్యం గురించి ప్రజలతో మాట్లాడారు. కొందరు తమకు తాగునీరు సక్రమంగా రావడం లేదని, ఇందిరమ్మ ఇండ్లు రాలేదని ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఈ విషయాల్లో ఎందుకు నిర్లక్ష్యం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్, తహసీల్దార్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే లిస్ట్ లో తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లు అందరికీ వస్తాయని తెలిపారు. పెన్షన్ రెన్యువల్ సమస్యలుంటే వెంటనే కలెక్టరేట్ లో సంప్రదిస్తే పరిష్కరిస్తామని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లక్షెట్టిపేట మంచి ప్రగతిని కనబరస్తుందని ఎమ్మెల్యే కితాబిచ్చారు. ముఖ్యంగా లక్షెట్టిపేట మున్సిపాలిటీలో ఇక నుంచి ఏ ఓపెన్ ప్లాట్ లేదా ఖాళీ స్థలాల్లో చెత్త ఎక్కడ కనిపించకూడదని, ఒకవేళ చెత్త నిల్వలు ఉంటే ఆ స్థలం యాజమాన్యంకు భారీ జరిమానా విధించాలని మున్సిపల్ కమీషనర్ విజయ్ కుమార్ ను ఆదేశించారు.అలాంటి స్థలాలు మున్సిపాలిటీ కంట్రోల్ లో ఉన్నట్లు బోర్డు లను ఏర్పాటు చేయాలన్నారు.



పరిశుభ్రత అందరీ బాధ్యత అని గుర్తించాలన్నారు. రోడ్లన్నీ దాదాపుగా ఆక్రమణలకు గురైనట్లు అర్థమవుతుందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు.అంబేద్కర్ చౌరస్తా నుంచి పాత బస్ స్టాండ్ వరకు ప్రధాన రహదారిని 80 ఫీట్లకు అదే విధంగా గోదావరి రోడ్ ను 60 ఫీట్లకు విస్తరిస్తామని వివరించారు. గతంలో ప్రధాన రహదారి 100 ఫీట్ల విస్తరణ అనుకున్నప్పటికీ కొన్ని సమస్యల వలన 80 ఫీట్లకే కుదిస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దే క్రమంలో ప్రజలు తనకు అండగా నిలవాలని, ప్రజల ఆశీర్వాదాలే తనకు నిజమైన బలమని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో అనుకున్న లక్ష్యాలను సాధించే క్రమంలో ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖలో పెండింగ్ పనుల పరిష్కారం, రేషన్ కార్డ్స్, త్రాగునీరు, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, డ్రైనేజ్ ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నట్లు తెలిపారు. అదే విధంగా నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్, కౌన్సిల్లర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అవగాహన సదస్సు కూడా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రెస్ క్లబ్ భవన్ విస్తరణ, కాంపౌండ్ వాల్ పనుల గురించి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్ ప్రశ్నించగా, జూన్ లోపు పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే, కలెక్టర్ లు పాత్రికేయులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొంత అంజలి నర్సయ్య, వైస్ చైర్ పర్సన్ మోత్కూరి రాజెశ్వరి వెంకటస్వామి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చంద్, వైస్ చైర్మన్ ఆరీఫ్, నాయకులు పూర్ణ చందర్ రావు, నాగభూషణం, కౌన్సిలర్లు బిరుదుల సత్యనారాయణ,చిన్నయ్య, రాజేంద్ర ప్రసాద్, చంద్ర మౌళి,పెండెం పద్మ రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ శుభ్రత – అందరి ఆరోగ్య భద్రత

-దండేపల్లిలో 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం

-పాల్గొన్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

**దండేపల్లి, మార్చి 8 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆదివారం దండేపల్లి మండల కేంద్రంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. 'గ్రామ శుభ్రత – ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత' అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమంలో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**ప్రజల ఇబ్బందులే మా ప్రాధాన్యత:**

ఎమ్మెల్యే ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రభుత్వంలో సామాన్యుడికి ఎటువంటి కష్టం కలగకూడదన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి.ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే రోగాల బారి నుండి ప్రజలను కాపాడుకోగలం. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నిరంతరం పర్యవేక్షిస్తాం.ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు.ఈ పారిశుధ్య డ్రైవ్‌లో భాగంగా గ్రామంలోని వీధులను శుభ్రం



చేసి, మురుగు కాలువల నిర్వహణపై అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక సర్పంచులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.





# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

**లక్షెట్టిపేట, మార్చి 8(ప్రశజాజ్యోతి):** మండలంలోని పాత కొమ్ముగూడెంలో ఆదివారం ఎన్ఆర్జీఎస్ నిధులతో నూతన సీసీ రోడ్డు పనులను ఆ గ్రామ సర్పంచ్ దుమ్మని సత్యన్న టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుమ్మని సత్యన్న మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆశీస్సులతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. గ్రామంలో అన్ని వీధుల్లో రాబోయే రోజుల్లో సీసీ రోడ్లు నిర్మించేలా కృషి చేస్తామని తెలిపారు. ఎన్ఆర్జీఎస్ ద్వారా మంజూరైన రూ. 7.50 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు వివరించారు. గ్రామంలో డ్రైనేజ్, వీధి దీపాలు, పరిశుభ్రత, రోడ్లకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి పౌరుడు బాధ్యతయుతముగా నడుచుకున్నప్పుడే మంచి సమాజ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు బేక్కం సృజన్, నాయకులు భైరం రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుల నియామకం ప్రక్రియ ప్రారంభం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 8 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆధ్వర్యంలో కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల నియామకం మరియు మండల కమిటీల ఏర్పాటు ప్రక్రియ శనివారం ప్రారంభమైంది. పార్టీ శీఘ్ర నిర్ణయాల ప్రకారం, ఆదివారం వివిధ మండల కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించి, మండల అధ్యక్ష పదవికి ఆసక్తి చూపిన నాయకుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ చర్య ఇటీవల జూనియర్ నేతలు మీనాక్షి నటరాజన్, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, సచిన్ సావంత్ తో జరిగిన జిల్లా అధ్యక్షుల సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు చేపట్టబడింది. ఆ నిర్ణయాల ప్రకారం, మార్చి 13లోపు మండల అధ్యక్షుల నియామకాలను పూర్తి చేయడం, మార్చి 23లోపు మండల కమిటీల ఏర్పాట్లను పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టబడింది. ఈ నేపథ్యంలో, ఆదివారం కెరమెరి, జైనూర్, సిర్పూర్-యు, లింగాపూర్ మండల కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించి, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మరియు జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, "పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేసే కార్యకర్తలకు అవకాశాలు కల్పిస్తాం. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి ప్రాధాన్యత ఇస్తాం" అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# ఆర్థికంగా రాజకీయంగా మహిళలు అభివృద్ధి చెందినప్పుడే సంపూర్ణ అభివృద్ధి

- టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి
- టీఎన్జీవో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా

**మంచిర్యాల, 8, మార్చి (ప్రజా జ్యోతి):** ఆర్థికంగా రాజకీయంగా మహిళలు అభివృద్ధి చెందినప్పుడే సంపూర్ణ అభివృద్ధి అని మంచిర్యాల టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి స్పష్టం చేశారు. మహిళలు విద్య, వైద్యం, ఉద్యోగాలు, రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజంలో సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్య అతిథులు కూడా అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా రిటైర్డ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్యామలాదేవి, విశిష్ట అతిథిగా జిల్లా బీసీ సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి హాజరయ్యారు. కార్యక్రమంలో టీఎన్జీవో మహిళా నాయకులు కేజియా రాణి, సునీత, పద్మలత, పద్మజ, సాహితీ, పద్మ తదితరులు పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు ఆత్మీయ సమ్మేళనంగా కలిసి ఆటపాటల మధ్య మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్యామలాదేవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం టీఎన్జీవో జిల్లా కమిటీ నిర్వహించే మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మహిళలు విద్య, వైద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలతో పాటు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, అప్పుడు మాత్రమే సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన టీఎన్జీవో జిల్లా కమిటీకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందినప్పుడే



సమాజం సంపూర్ణ అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించి, వారు ఉన్నత స్థానాలను అధిరోహించేందుకు ప్రోత్సహించాలని కోరారు. అనంతరం ముఖ్య అతిథి శ్యామలాదేవిని టీఎన్జీవో జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపూరావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కేజియా రాణి, రాంకుమార్, తిరుపతి, నరేందర్, అంజయ్య, శ్రీదర్ రాజు, సంయుక్త కార్యదర్శులు సునీత, ప్రభు, పద్మజ, సురేందర్, రోశయ్య, జ్యోతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, పబ్లిసిటీ సెక్రటరీ యూసుఫ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్ కుమార్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, మందమర్రి యూనిట్ అధ్యక్షుడు సుమన్, లక్షెట్టిపేట యూనిట్ అధ్యక్షుడు శ్రీనివాస్, చెన్నూరు యూనిట్ అధ్యక్షుడు అభిషేక్ తదితరులతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## మునిపెల్లిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**లక్ష్మణ చాంద, మార్చి 8 (ప్రజా జ్యోతి):** మండలంలోని మునిపెల్లి గ్రామ పంచాయతీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో బాగంగా మునిపెల్లి గ్రామ పంచాయతీలో పర్యటించిన ఎంపిడిఓ రాధా రాథోడ్ సమక్షంలో ఈ వేడుకను నిర్వహించారు. ఈ సంధర్భంగా రాధారాథోడ్ మాట్లాడుతూ మహిళా దినోత్సవ ప్రాధాన్యతను,సమాజ మనుగడలో మహిళల ప్రాముఖ్యతను వివరించారు. గృహ, సమాజ, దేశాభివృద్ధిలో మహిళల పాత్రను వివరించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పథకం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాన్ని ప్రగతి ఫథంలో తీసుకెల్లాలని సూచించారు. ఈ సంధర్భంగా



మునిపెల్లి సర్పంచ్ మేడిపెల్లి సునీతను,గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ గొర్రె లక్ష్మిని శాలువాతొ సన్మానించారు. ఈ కార్యక్రమంలొ ఉప సర్పంచ్ నూతికాడి రంజిత్ రెడ్డి,మాజి సర్పంచ్ లు కమల్ కోట వెంకట్ రెడ్డి,మేడి పెల్లి గంగాధర్,మాజి మార్కెట్ కమిటి డైరెక్టర్ గురాల లింగారెడ్డి, పంచాయతీ కార్యధర్శి అరుణ,వార్డు మెంబర్లు,గ్రామాభివృద్ధి కమిటి సబ్యులు,మహిఎళలు పాల్గొన్నారు.

## ఖానాపూర్ ఆసుపత్రిలో హెచ్ పివి వ్యాక్సిన్

**ఖానాపూర్ మార్చ్ 8 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం యుక్తవయసు బాలికలకు భవిష్యత్తులో క్యాన్సర్ వ్యాధి సోకాకుండా ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం హెచ్ పి వి వ్యాక్సినేషన్ చేశారు ఈ సందర్భంగా ప్రభుత్వ నుంచి వచ్చిన వ్యాక్సిన్లను ప్రారంభించారు ఈ అవకాశాన్ని 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల బాలికలు సద్వినియోగం చేసుకోవాలని సూపర్డెంట్ వంశీ మాధవ్ అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ తో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొనగా నూతన కౌన్సిలర్లు రాజుర సత్యం నిమ్మల రమేష్ గొర్రె తిరుమల తో పాటు ఆత్మ చైర్మన్ తోట సత్యం మండల పార్టీ అధ్యక్షులు దయానంద్ నాయకులు గొర్రె గంగాధర్ జమాల్ కురిసి నయీమ్ మైస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు






## దండేపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

-శ్రమజీవులకు సముచిత గౌరవం.. ఘనంగా సన్మానం

**దండేపల్లి, మార్చి 08(ప్రజాజ్యోతి):** సృష్టికి మూలమైన మహిళ సహనానికి, సుగుణానికి మారుపేరని లయన్స్ క్లబ్ ప్రతినిధులు కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం దండేపల్లి మండల కేంద్రంలోని మేదరిపేటలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న శ్రమజీవులైన మహిళలను క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ మాదంశెట్టి మల్లికార్జున్, పూర్వ అధ్యక్షుడు అన్నం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సమాజ నిర్మాణంలో కీలక శక్తి

- ఆయుష్ యోగ నస్పూర్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మంచిర్యాల/నస్పూర్, మార్చి 8 (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నస్పూర్‌లోని ఆయుష్ యోగ కేంద్రంలో ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి రంగంలో మహిళలు ముందుండి నాయకత్వం వహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళల సాధికారత, ఆరోగ్య సంరక్షణ, యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. యోగా సాధన ద్వారా శారీరక–మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మహిళలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపగలరని పేర్కొన్నారు. సమాజంలో మహిళలు విద్య, వైద్యం, ఉద్యోగం, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మజా మహిళల ఆరోగ్యం, జీవనశైలిలో యోగా పాత్ర గురించి వివరించారు. డీపీఎం ప్రోగ్రామ్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ, మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ యోగా టీచర్ సుధాకర్, మేఘన, శైలజ, ప్రదీప్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మహిళలకు యోగా ప్రదర్శనలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు



# బలగాల బాలుర మైనార్టీ బ్లాక్1 పాఠశాల ప్రిన్సిపాల్ రోమి ప్రతిభ ఇఫ్తార్ విందు

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న డీఎస్పీ వహీదుద్దీన్,**
**జమాతే ఇస్లాం జిల్లా అధ్యక్షులు బషీర్ అహ్మద్**
**డిస్టిక్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ అహ్మద్ నదీమ్ ఖుద్దూసి**



**మార్చ్ 8, సిర్పూర్ (టి) నియోజకవర్గం. ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలం బలగాలలో ఉన్న తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల బ్లాక్ 1 ప్రిన్సిపాల్ రోమి ప్రతిభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు కాగజ్నగర్ డిఎస్పి వహీదుద్దీన్,డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ అహ్మద్ నదీమ్ ఖుద్దూసి, జమాత్ ఇస్లాం జిల్లా అధ్యక్షులు బషీర్ అహ్మద్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు మైనార్టీ కళాశాల కౌన్సిలర్లు ఫయాజ్,అసద్, ఏఐఎంఐఎం టౌన్ ప్రెసిడెంట్ అబ్దుల్ ముబీన్, సోషల్ వర్కర్ శైబాజ్,షేక్ చాంద్, మైనార్టీ నాయకులు హాజీ,ఖాజీ ఆరిఫ్ ఉద్దీన్ కళాశాల సిబ్బంది విద్యార్థులతో కలిసి రోజా ఉపవా సం విరమించారు.అనంతరం డీఎస్పీ వహీద్ఉద్దీన్ మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు అల్లా ఆశీస్సులు ఉండాలని ప్రతి ఒక్కరూ సోదర భావంతో ఉండాలని అన్నారు. ప్రతిఒక్కరూఎంతో ఉత్సాహంతో దృఢ సంకల్పంతో భక్తి శ్రద్ధలతో రోజా పాటించి విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. కళాశాల విద్యార్థులకు ధార్మిక విలువల సద్బోధన ఇవ్వడం గురువుల ముఖ్య బాధ్యత అని అన్నారు.మైనార్టీసంక్షేమ కళాశా ల వసతి గృహంలో ప్రతిరోజు ఇమామ్ల ఆధ్వర్యంలో ఐదు పూటల నమాజు తోపాటు ప్రత్యేక రంజాన్ మాసంలో భక్తి శ్రద్ధలతో అంకితభావంతో పిల్లలు సిబ్బందిఉపవాసదీక్షలు పాటించి అల్లా నామస్మరాలను జపిస్తూ దివ్య ఖురాన్ గ్రంధాన్ని చదువు తూ ప్రత్యేక ప్రార్థనలతో ఇఫ్తార్ రోజా ను విరమించి ప్రత్యేక తరావి నమాజ్ చదివిస్తున్న ఇమామ్లను,ఉపవాసాలు పాటిస్తున్న విద్యార్థులను, సిబ్బందిని అభినందించారు.ఈ ప్రత్యేక రంజాన్ మాసంలో ఒక పుణ్యంచేస్తే 70సార్లు పుణ్యఫలం లభిస్తుందని అన్నారు.ఈ కార్య క్రమంలో మైనార్టీ సంక్షేమ కళాశా ల విద్యార్థులు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని ప్లేకార్డ్ లతో నిరసన

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కుశన్న రాజన్న కార్యవర్గ సభ్యులు కోట శ్రీనివాస్,దుర్గం దీన్కార్,టీకానంద్**



**మార్చ్ 8, సిర్పూర్ (టి) నియోజకవర్గం:ప్రజాజ్యోతి :** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధర గృహ వినియోగం పై 60 రూపాయలు, కమర్షియల్ గ్యాస్ పైన 115 రూపాయలు పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ ఎదుట ప్లే కార్డ్ లతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కూషణ రాజన్న మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ యుద్ధ సమయంలో అనాలోచిత విధానం కారణంగానే గ్యాస్ ధరల పెంపు అని మండి మండిపడ్డారు యుద్ధంలో మన ప్రభుత్వం ఇజ్రాయెల్ అమెరికాకు మద్దతు ఇవ్వడం ఫలితంగా ఇరాన్ తమ చమురు ట్యాంకర్లను సముద్రం లో నిలిపి వేసిందన్నారు .దాని ఫలితమే గ్యాస్ పెరుగుదల అని మండిపడ్డారు. ఇరాన్ ఎప్పటి నుండో మన మిత్రదేశం అని గుర్తు చేశారు .మోడీ ప్రభుత్వం అమెరికా మెప్పుకోసం మన మిత్రదేశాలతో శతృత్వం పెంచు కుంటుందని అన్నారు . రష్యా నుండీ రోజుకు 20 లక్షల బ్యారెళ్ల ఆయిల్ దిగుమతి చేసుకునే ఒప్పందాన్ని అమెరికా వత్తిడితో 10 లక్షలకు కుదించు కున్నదనివిమర్శించారు అమెరికా దిగుమతి చేసుకోమంటే చేసుకో వడం ,వద్దు అంటే దిగుమతి చేసుకోక పోవడం అనే విధా నాన్ని మోడీ అవలంబించడం చూస్తుంటే మన దేశం అమెరికా కు బానిస దేశమా అనే సందేహం కలుగక మానదని అన్నారు. మన దేశ సార్వభౌమత్వాన్ని మోడీ ప్రభుత్వం అమెరికా కు తాకట్టు పెట్టిందని అన్నారు . వెంటనే అలీన విదేశాంగ విధానంకు అనుగుణంగా మోడీ ప్రభుత్వం నడుచుకోవాలని హితవుపలికారు .సామాన్యుల ,మధ్యత ˊరగతి ప్రజల నడ్డివిరిచే యుద్ధ విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఎంపార్టీ జిల్లావర్గ సభ్యులు కోట.శ్రీనివాస్,దుర్గం,దినకర్ జిల్లా కమిటీ సభ్యులు టికానంద్, నాయకులు,కృష్ణమాచారి, సుధాకర్, రవి, రాజేందర్, ముంజం ఆనంద్ కుమార్, హానీషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతిపై అవగాహన

**లక్ష్మణ చాంద, మార్చ్ 8 (ప్రజా జ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మరియు అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున గ్రామ పంచాయతీ కార్యాలయం లక్ష్మణ చాంద మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు అధ్యక్షతన తడి చెత్త పొడి చెత్త వేరుచేసి ఇచ్చే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్లాస్టిక్ ను నివారించే భాగంగా బ్యాగులను అందించి పర్యావరణాన్ని రక్షించాలని వారు ప్రజలను కోరారు. ఆదివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ పంచాయతీలో కేక్ ను కట్ చేసి మహిళలు ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలుపు కొన్నారు. స్థానిక ఎస్సై శ్రావణిని గ్రామ పంచాయతీలో సన్మానించి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కల వర్ష రవి, వార్డు సభ్యులు ఆకుల వజ్ర, అప్క వనజ సంతోష్, పంచాయతీ అధికారి నసీరుద్దీన్,పంచాయతీ కార్యదర్శి సుధాకర్,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# శక్తి అభియాన్ ఇందిరా ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో మహిళా ఘనంగా దినోత్సవం

**కెరమెరి మార్చ్ 8 ప్రజా జ్యోతి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శక్తి అభియాన్ ఆధ్వర్యంలో ఇందిరా ఫెల్లోషిప్ కార్యక్రమం కెరమెరి మండలం కేస్లగూడలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుగుణక్క మాట్లాడుతూ, “మహిళలు సామాజిక, రాజకీయ రంగాల్లో ముందుకు రావాలి. మహిళల నాయకత్వాన్ని పెంపొందించడమే మన లక్ష్యం” అని పేర్కొన్నారు. ఆమె తెలిపారు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ప్రారంభించిన “శక్తి అభియాన్ ఇందిరా ఫెల్లోషిప్“ కార్యక్రమం దేశవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోందని. ఇందిరా ఫెల్లోషిప్ ఆదిలాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్గా ఉన్న సుగుణక్క మహిళలకు మార్గదర్శక సూచనలు ఇచ్చారు. కార్యక్రమాన్ని ఇందిరా ఫెల్లోషిప్ జిల్లా కోఆర్డినేటర్ కోవ ఇందిరా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువతులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సానుకూలంగా పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు.సి.ఐ రమణా మూర్తి

**జన్నారం,మార్చ్8(ప్రజాజ్యోతి) :** పురుషులతో సహా మహిళలు కూడ అన్ని రంగాల్లో సమానంగా రాణిస్తున్నారని లక్షెటిపేట సి.ఐ రమణా మూర్తి అన్నారు. జన్నారం పోలీస్ స్టేషన్లో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను లక్షెటిపేట సిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శృతికి శాలువా కప్పి ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సి.ఐ రమణ మూర్తి మాట్లాడుతూ స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయం అని అన్నారు. మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో కూడా మహిళలు కీలకపాత్ర వహిస్తున్నారని, వారి సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# కుల, మతాల కు అతీతంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు పాల్గొన్న కాగజ్నగర్ మున్సిపల్ చైర్మన్ షాహిన్ సుల్తానా

**మార్చి 8, సిర్పూర్ (టి) నియోజకవర్గం:ప్రజా జ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ పట్టణం లోని మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షు రాలు వైద్య శాంతి కుమారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ షాహిన్ సుల్తానా, ఇండి యన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సునీత, ఏ ఎస్ ఐ తిరుమల, డాక్టర్లు అర్షిన్,అశ్విని,వివిధ సంఘాల నాయకులు త్రివేణి, ఫయాజ్ ఉన్నిసా,వినోద,అనిత,అరుణా పవని,సమత కుమారి,సబితా, సుధా, వాసవి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వీరు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షు రాలు వైద్య శాంతి కుమారి తో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అట్టి సందర్భంలో వీరు మాట్లాడుతూ సమాజంలో మహిళల గౌరవాన్ని పెంపొందించడం,మత సామర స్యాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా ఇఫ్తార్ విందు నిర్వహిం చడం జరిగిందని అన్నారు. సమాజ పురోగతికి మహిళల సాధికారత, మత సామరస్యం ఎంతో అవస రమని, మహిళలు అన్ని రంగాల లో ముందుకు రావడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఇఫ్తార్ విందు వంటి కార్యక్రమా లు సమాజంలో ఐక్యత పరస్పర గౌరవం, సహనం అదేవిధంగా మత సామరస్యాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తా యని తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలు ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంచి సమాజంలో శాంతి, సహకార భావాలను బలో పేతం చేస్తాయని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం



మహిళల కృషిని గుర్తించి వారికి గౌరవం తెలిపే ముఖ్యమైన రోజు అని అన్నారు. కుటుంబం నుంచి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు.మహిళల అభివృద్ధిదేశ అభివృద్ధికి బలమైన పునాది అని,మహిళలకు సమాన అవ కాశాలు కల్పించడం సమాజం లోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.విద్య,ఉపాధి, నాయకత్వ రంగాలలో మహిళలకు ప్రోత్సాహం అందించినప్పు డే సమాజం సమతుల అభివృ ద్ధిని సాధిస్తుందని అన్నారు. మహిళలు సమాజ అభివృద్ధికి ఆధారస్తంభాలని తెలిపారు. విద్య,ఆరోగ్యం, సామాజిక రంగాలలో మహిళలు మరింత ముందుకు రావడానికి అనుకూల వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళల సాధికారతతోనే సమాజం సమగ్ర అభివృద్ధిని సాధించగలదని పేర్కొన్నారు. మహిళలు విద్యావంతులై స్వయం ప్రతిభతో ఎదిగినప్పుడు కుటుంబం,సమాజం,దేశం అభివృద్ధి దిశగా పయనిస్తాయని తెలిపారు. అంతర్జాతీ యమహిళా దినోత్సవ కార్యక్రమం అనంతరం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ పట్టణంలోని అన్ని వర్గాల మహిళలు పాల్గొన్నారు.

# నితి ఆయోగ్ ప్రాంతీయ ఉత్తమ పద్ధతుల సెమినార్‌కు ఖానాపూర్ నియోజకవర్గ పెంబి బ్లాక్

**విశాఖపట్నం సెమినార్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**ఖానాపూర్ మార్చి 8 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ గిరిజన నియోజకవర్గం లోని గిరిజన మండలమైన పెంబి బ్లాక్ నీతి అయోగ్ ఎంపిక నిర్మల్ జిల్లాకు గర్వకారణంఅని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు పెంబి బ్లాక్‌ను నితి ఆయోగ్ నిర్వహిస్తున్న ప్రాంతీయ ఉత్తమ పద్ధతుల సెమినార్‌కు ఎంపిక చేశారని,ఈ సెమినార్ మార్చి 9న విశాఖపట్నంలో నిర్వహించబడుతుందన్నారు ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ కింద అమలవుతున్న ఉత్తమ విధానాలను ఇతర రాష్ట్రాల ప్రతినిధులతో పంచుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సౌత్ జోన్3కు చెందిన ఆరు రాష్ట్రాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కేవలం నిర్మల్, జోగులాంబ గద్వాల్ జిల్లాలు మాత్రమే ఎంపిక కావడం నిర్మల్ జిల్లాలోని పెంబి బ్లాక్ విద్య, ఆరోగ్యం, అమ్మ రక్షిత, బాలశక్తి, వ్యవసాయం, ప్రాథమిక వసతుల రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలను ఈ సెమినార్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఈ కార్యక్రమానికి హాజరై పెంబి బ్లాక్‌లో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తారుగిరిజన ప్రాంతమైన పెంబి మండలంలో గతంలో విద్యారంగంలో తక్కువ అక్షరాస్యత, పత్తి కోత కాలంలో విద్యార్థుల డ్రాప్‌అవుట్‌లు, ఉపాధ్యాయుల కొరత, తక్కువ పరీక్షా ఫలితాలు వంటి సమస్యలు ఉండేవి. ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ కింద గత రెండు సంవత్సరాల్లో పలు చర్యలు తీసుకున్నారు. విద్యా వాలంటీర్లను నియమించడం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించడం, మోడల్



పరీక్షలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులను క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించడం వల్ల చదువుపై ఆసక్తి పెరిగి పదవ తరగతి ఫలితాలు 100 శాతం నమోదు అయ్యాయి. పెంబి బ్లాక్ అభివృద్ధిని పర్యవేక్షించేందుకు సీనియర్ జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. అలాగే స్వయం సహాయక సంఘాల మహిళలు కూడా పలు ఆవిష్కరణాత్మక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.బాలశక్తి, అగ్రో ఫారెస్ట్రీ, మహిళా శక్తి, అమ్మ రక్షిత వంటి కార్యక్రమాలు, అన్ని శాఖల సమన్వయంతో పెంబి బ్లాక్ ఆస్పిరేషనల్ బ్లాక్ కింద ఉత్తమ పద్ధతులలో ఒకటిగా నిలిచింది. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందడం, మట్టిపరీక్ష కార్డులు అందించడం, పోషకాహార లోపం తగ్గడం వంటి అంశాల్లో గణనీయమైన పురోగతి సాధించబడిందని కలెక్టర్ అన్నారు ఈ విజయానికి అన్ని శాఖల సమిష్టి కృషే కారణమని అధికారులు తెలిపారు. 2024 డిసెంబర్‌లో నితి ఆయోగ్ నిర్వహించిన ర్యాంకింగ్స్‌లో దేశంలోని 500 బ్లాకుల్లో పెంబి బ్లాక్ నాలుగో స్థానం సాధించి రూ.1 కోటి ప్రోత్సాహక నగదు అందుకుంది. భవిష్యత్తులో కూడా జిల్లా పరిపాలన, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.



# 14 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల యుక్త బాలికలు వ్యాక్సిన్ తీసుకోవాలి

**హెచ్ పి వి వ్యాక్సిన్ ఆరోగ్యానికి శ్రేయస్కరం అపోహలు వద్దు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడి**

**ఖానాపూర్ మార్చి 8 (ప్రజా జ్యోతి ):** విత్త వయస్సు బాలికలకు ప్రభుత్వాలచే ఇస్తున్న వ్యాక్సిన్ను తీసుకొని వారి ఆరోగ్యాలకు బాటలు వేయాలని ఈ వ్యాక్సిన్ పై అపోహలు నమ్మరాదని ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జు పటేల్ అన్నారు ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉట్నూర్ ఆసుపత్రి సిబ్బంది నిర్వహించిన హెచ్ పీవీ వ్యాక్సిన్ అవగాహన సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించే ఆలోచన మంచిదని, హెచ్ పీవీ వ్యాక్సిన్ పైన ఎలాంటి అపోహలు నమ్మవద్దు, ప్రభుత్వం మహిళలు, మన విద్యార్థుల అవగాహన ఆరోగ్య శ్రేయస్సు కోసమే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతుంది అని, 14 నుండి 18 ఏళ్ల వయస్సు ఆడపిల్లలు ఎదిగే క్రమంలో ఆరోగ్యం పైన అవగాహన కలిగి ఉండాలి అన్నారు. విద్యార్థులు, మహిళలు మంచి పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్, సిబ్బంది, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న సర్పంచ్ కు అండగా నిలిచిన తోటి సర్పంచులు

**ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 8 ( ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం లో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఉట్నూర్ లో ఐదు రోజులు పాటు శిక్షణ జరుగుతుండగా ఇటీవలే చివరి ఐదో రోజు శిక్షణ ముగించుకొని ధ్రువపత్రం తీసుకొని సంతోషంగా మర్కగూడ సర్పంచ్ మడావి భీశీ బాయి తన కుమారుడి మోటార్ సైకిల్ పైన ఉట్నూర్ నుండి మార్క గూడ వెళ్తుండగా మోటార్ సైకిల్ అదుపుతప్పి క్రింద పడడంతో మడవి బీం బాయి కాలు ఫ్రాక్చర్ కావడం జరిగింది. వైద్యులు తన కాలుకి ఆపరేషన్ చేయాలని చెప్పారు. విషయం తెలుసుకున్న తోటి ఇంద్రవెల్లి మండల సర్పంచులు మడావి బీం భాయి స్వ గృహానికి వెళ్లి ఆమెను పరామర్శించి తమ వంతుగా 11500 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. తోటి సర్పంచులు విషయం తెలుసుకుని తన ఇంటికి వచ్చి పరామర్శించి, ఆర్థిక సహాయం అందించి నందుకు సర్పంచ్ బిం బాయి మరియు తన కుమారుడు మడావి ఆనందరావు తమ ఇంద్రవెల్లి మండల సర్పంచులకు ధన్యవాదాలు తెలియజేశారు.



# మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి





**అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా**

**రిమ్స్ ఆసుపత్రి లో అత్యాధు ని క వైద్య సదుపాయాలు**

**ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 8, (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినో త్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన, వైద్య శిబి రాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఆదివారం స్థానిక రిమ్స్ ఆసు పత్రిలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, సన్ చారిటబుల్ ట్రస్ట్ ల సహకా రంతో జిల్లాలో రొమ్ము, గర్భా శయ, క్యాన్సర్ స్క్రీనింగ్ కా ర్యక్రమాన్ని ఆదిలాబాదు పా ర్లమెంటు సభ్యులు గోడం నగే ష్ తో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించా రు.ముందుగా రిమ్స్ లో బేబీ ఫీడింగ్ రూమ్ (తల్లి పాల గ ది) ని, హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (ఎచ్ పి వి ) వ్యాక్సినే షన్ కార్యక్రమాన్ని ఎంపీ, కలె క్టర్ కలిసి ప్రారంభించారు. అ నంతరం క్యాన్సర్ నిర్ధారణ ప రీక్షలకు సంబంధించిన ప్రత్యేక కిట్లను ఆవిష్కరించి వైద్య సి బ్బందికి అందేశారు. ఈ సం దర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా మహిళలకు శుభాకాం క్షలు తెలిపారు. మహిళల్లో పె రుగుతున్న క్యాన్సర్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండా లని, ముందస్తు నిర్ధారణ ద్వా రా ప్రాణాపాయం నుండి త ప్పించుకోవచ్చని సూచించా రు. కార్పొరేట్ సంస్థలు తమ సామాజిక బాధ్యతలో భాగం గా ఇలాంటి ఆరోగ్య కార్యక్ర మాలను చేపట్టడం అభినంద నీయమని కొనియాడారు. ఈ స్క్రీనింగ్ క్యాంప్ ద్వారా జిల్లా లోని మహిళలకు ఉచితంగా నాణ్యమైన వైద్య పరీక్షలు అందుబాటులోకి వస్తాయన్నా రు. 9 నుండి 15 ఏళ్ల లోపు బాలికలకు గర్భాశయ క్యాన్స ర్ రాకుండా నివారించేందుకు ఎచ్ పి వి వ్యాక్సినేషన్ ప్రక్రి యను జిల్లా వ్యాప్తంగా ము మ్మరంగా చేపడుతున్నట్లు వి వరించారు. ఈ రోజు స్థానిక రిమ్స్, బోథ్, ఉట్నూర్ ఆసుప త్రుల్లో ప్రారంభించి, ప్రస్తుతనికి అందుబాటులో ఉన్న 1,700 వ్యాక్సిన్ లు పూర్తిచేయడంతో పాటు అవసరమైన వ్యాక్సినే షన్లను అందుబాటులోకి తీసు కొచ్చి 99 రోజుల ప్రజాపాల న-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వ రంగ సం స్థలైన కోల్ ఇండియా, ఇండి యన్ ఆయిల్ కార్పొరేషన్, (సిఎస్ ఆర్) నిధులతో రిమ్స్ ఆసుపత్రిలో మహిళల ఆరో గ్యం, శిశు సంరక్షణ కోసం అ త్యాధునిక సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. తల్లు ల సౌకర్యార్థం కోల్ ఇండియా నిధులతో 25 బేబీ ఫీడింగ్ గ దులను ఏర్పాటు చేసినట్లు, తల్లులు తమ బిడ్డలకు సుర క్షితమైన వాతావరణంలో పా లిచ్చేలా ఈ గదులు ఎంతో ఉ పయోగపడతాయని వివరిం చారు. అదేవిధంగా, మహిళ ల్లో పెరుగుతున్న క్యాన్సర్ ము ప్పును దృష్టిలో ఉంచుకుని ఇండియన్ ఆయిల్ కార్పొరే షన్ నిధులతో గర్భాశయ, రొ మ్ము క్యాన్సర్ నిర్ధారణకు అవ సరమైన అత్యాధునిక వైద్య పరికరాలను అందజేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా క్యా న్సర్ మరణాల రేటు ఎక్కువ గా ఉన్నందున, ముందుస్తుగా వ్యాధిని గుర్తించి మెరుగైన చి కిత్స అందించడమే లక్ష్యంగా ఈ పరికరాలను అందుబాటు లోకి తెచ్చామని, జిల్లా ప్రజల ఆరోగ్యం, విద్య పట్ల తాము ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన పున రుద్ఘాటించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల లో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, వార్డ్ కౌన్సిలర్ శ్వేత, మహిళ వై ద్యులు, సిబ్బంది నీ కలెక్టర్, ఎంపీ శాలువాలతో సత్కరిం చి మెమెంటోలను అందజేశా రు. అనంతరం పలువురు మ హిళలు రిమ్స్ బ్లడ్ బ్యాంక్ లో రక్తదానం చేయగా ఎంపీ, కలెక్టర్ వారిని అభినందించా రు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్ పర్సన్ బండారి అ నూష , జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, రి మ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, వార్డ్ కౌన్సిలర్ శ్వేత, సన్ చా రిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు అ శోక్ ముస్తాపూరే, ఇండియా ఆయిల్ కంపెనీ ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయు లు, వైద్యులు, వైద్య శాఖ సి బ్బంది, తదితరులు పాల్గొన్నా రు.

# వీడలేక వీడ్కోలు



**విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి**

**శ్రీ నాగభూషణ పాఠశాల ప్రిన్సిపల్ బాబురావు**

**బాసర మార్చి 8 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా బాసర మండలంలోని శ్రీ నాగభూషణ విద్యాలయంలో శనివారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని,విద్యార్థులు నృత్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలు,ఆట పాటలతో అలరించారు.అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు,మెడల్స్ అందజేశారు.పదో తరగతిలో అత్యధిక మార్కులు సా ధించడం,పరీక్ష విధానం, మెళకువలపై హెచ్ ఎం. బాబురావు పటేల్ తో పాటు ఉపాధ్యాయులు,స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ఆటపాటల నృత్యాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాసర రిటైర్డ్ టీచర్ గంగాధర్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బాసర హై స్కూల్ హెడ్మాస్టర్ నరసయ్య ఉప సర్పంచ్ సయ్యద్ అలీ బాసర ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దత్తు పటేల్ వైస్ ప్రెసిడెంట్ రామేశ్వర్ సీనియర్ పాత్రికేయులు గణేష్ అజయ్ రాజేందర్ రాజు అవధూత్ మోహెష్ నాగేష్ వాసవి కన్యక పరమేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ఇన్చార్జ్ గాదె సంతోష్ గణేష్ ఉపాధ్యాయులు వైస్ ప్రిన్సిపాల్ సులోచన రాజేశ్వర్ మహేష్ శరత్ మౌనిక జ్యోతి కావేరి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పాత ఎల్లాపూర్ పంచాయతీ లో మహిళను సన్మానించిన పాలకవర్గం

**ఖానాపూర్ మార్చి 8 (ప్రజా జ్యోతి ):** జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఖానాపూర్ మండలంలోని పాతఎల్లాపూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఉప సర్పంచ్ తో పాటు పలువురు పాలకవర్గ సభ్యులు మహిళలను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు మహిళలు పాల్గొన్నారు

## ఘనంగా అంజన్న స్వామి పడిపూజ



**బాసర మార్చ్ 8 (ప్రజా జ్యోతి):** బాసర మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సత్రంలో శనివారం అంజన్న స్వామి పడిపూజను వేడుకగా నిర్వహించారు. గురు స్వామి శ్రీనివాస్, మురళి, ఆధ్వర్యంలో అంజన్న స్వామికి అభిషేక అర్చన ప్రత్యేక పూజలు చేసి భక్తి గీతాలు ఆలపించారు. అంజన్న స్వాముల భక్తి గీతాలు ఆలాపనతో ప్రాంగణం అంజన్న నామస్మరణతో మారు మ్రోగింది. ఈ సందర్భంగా గాదేవా సంతోష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని సూచించారు. సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. పడిపూజలో పాల్గొన్న అంజన్న స్వాముల ఆర్యవైశ్య సత్ర యాత్రికునివాస్ ఇంచార్జ్ గదేవర సంతోష్ గదేవర గణేష్ ఆధ్వర్యంలో శాలువలతో సత్కరించారు. అనంతరం స్వాములకు భక్తులకు మహా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా కౌన్సిలర్ తిరుమలను సన్మానించిన ఆసుపత్రి సిబ్బంది

**ఖానాపూర్ మార్చ్ 8 (ప్రజా జ్యోతి) :** జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకటవ వార్డు నూతన కౌన్సిలర్ గొర్రె తిరుమలను ఆస్పత్రి మహిళా సిబ్బందితోపాటు ఆశా వర్కర్లు పారిశుద్ధ సిబ్బంది తదితరులు సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెంట్ వంశీ మాధవ్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ కౌన్సిలర్లు రాజుల సత్యం నిర్మల రమేష్ నాయకులు దొనికెన దయానంద్ గొర్రె గంగాధర్ జమాల్ కురిషి తదితరులు పాల్గొన్నారు



## 'పద' వ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస అవగాహన సదస్సు

**మామడ మార్చ్ 9 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని కష్టపడితే విజయాన్ని ఎవరూ ఆపలేరని, అపజయాలు విజయానికి పునాది రాళ్లు" అని ఇంపాక్ట్ ట్రైనర్ సీహెచ్ ప్రమోద్ కుమార్ అన్నారు. ఆదివారం మామడ మండల కేంద్రంలోని ఎం జె పి పాఠశాలలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. విద్యార్థులలో లక్ష్యసాధనపై స్పష్టత, క్రమశిక్షణ, సమయపాలన, స్వీయనమ్మకం వంటి విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు కూడా జీవితంలో కీలకమన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరాలని ఆయన ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం విద్యార్థుల పట్టుదల కలిసొస్తే మంచి ఫలితాలు సాధ్యమన్నారు. ఆయన



ప్రసంగం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు మరియు గణిత శాస్త్ర ఉపాధ్యాయురాలి తో పాటు విద్యార్థులు ఉన్నారు.

## ఆదిలాబాద్ రిమ్స్ లో రూ 1.74 కోట్లతో కార్పొరేట్ సంస్థ ల సోషల్ రెస్పాన్సిబిలిటీ ని ధులతో బేబీ ఫీడింగ్ రూమ్స్

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 8, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో అంతర్జాతీ య మహిళా దినోత్సవంసంద ర్భంగా కోల్ ఇండియా లిమిటె డ్ సంస్థ ఆధ్వర్యంలో సి ఎస్ ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పా న్సిబిలిటీ) నిధులతో 25 బేబీ ఫీడింగ్ రూమ్ లకు ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. స్త్రీల ఆత్మగౌరవానికి ప్రాధాన్యత ఇ స్తూ సంస్థ



ఆధ్వర్యంలో ఈ కా ర్యక్రమాన్ని చేపట్టారు. అదే వి ధంగా కార్పొరేషన్ సిఎస్ ఆర్ నిధులతో రూ 1.74 కోట్లతో సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ తో ఈ సామాజిక కార్యక్రమా లను చేపట్టారు. ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ చొరవతో ఈ నిధులు జిల్లాకు కేటాయిం చబడ్డాయని సంస్థ ప్రతినిధు లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పా ల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎంపీ గోడం నగేష్ మాట్లాడు తూ కార్పొరేట్ సంస్థలకు సం బంధించిన సామాజిక బాధ్య తగా నిధులను జిల్లాలో మహి ళల ఆత్మ గౌరవం, వైద్యం కొర కు కేటాయించడం అభినంద నీయమని, జిల్లాలో మహిళల కు ఉపయోగపడేలా ఈ నిధు లతో బేబీ ఫీడింగ్ గదులను, యూనిట్ లను అం దుబాటు లో వచ్చేలా కృషి చేసిన సన్ చారిటబుల్ ట్రస్ట్ వారికి ప్రత్యే క ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రా జర్షి షా, ఎంపీ గోడం నగేష్, సన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అశోక్ ముస్తాపూరే, డిఎం& ఎ చ్ఓ నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, సంస్థ ప్రతినిధులు తదితరులు పా ల్గొన్నారు.

## రైతు శిక్షణ మరియు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న - బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ మార్చి 08( ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంలోని నాయిడు గోడౌన్ లో ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకంపై రైతు శిక్షణ మరియు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉచితంగా క్యారెట్లను మరియు టాప్ పత్రీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. రైతులు ఆర్గానిక్ విధానంలో పంటలు పండించాలని అవగాహన కల్పించేందుకే శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 540 మందికి ఈయొక్క పథకం అమలు చేయడం జరిగిందన్నారు. ఈ



కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు నీలిమ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గులాబ్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, దేవేందర్ రెడ్డి, రాథోడ్ సురేందర్, ప్రతాప్, సాబ్లే సంతోష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ ఆడి - ఉత్సాహ పరిచి

### మండుటెండలో యువకులతో క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే

**నేరడిగొండ మార్చి 08(ప్రజాజ్యోతి ):** నెరడిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన మేగా క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. యువకులు తీవ్రమైన ఎండల పట్ల జాగ్రత్తలు పాటిస్తూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు నీలిమ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గులాబ్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, దేవేందర్ రెడ్డి, రాథోడ్ సురేందర్, ప్రతాప్, సాబ్లే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





## రామాలయంలో గజస్తంభ ప్రతిష్టాపన

**లక్ష్మణ చాంద, మార్చి 8 (ప్రజా జ్యోతి) :** చామనపల్లి గ్రామంలో గల సీతా రామాలయంలో ఆదివారం రోజున గజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముని పెల్లి గ్రామస్తులు అయిండ్ల చంద్ర మోహన్ రెడ్డి 2 లక్షల 50 వేల రూపాయలు గజ స్తంభానికి విరాళంగా అందించి గజ స్థంభ ప్రతిష్టాపన ఖర్చులు కూడా తానే అందించినట్లు గ్రామ సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్ తెలిపారు. బ్రాహ్మణ వేదమంత్రాలతో గజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా గ్రామస్తులు నిర్వహించారు. అనంతరం గ్రామ వీడీసీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు అయిండ్ల చంద్రమోహన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గంగారెడ్డి, లక్ష్మణ చంద మాజీ సర్పంచ్ సురకంటి ముత్యంరెడ్డి చామనపల్లి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా ప్రాముఖ్యతను తెలియజేస్తున్న గ్రామ సర్పంచ్ - ఉప సర్పంచ్

**నేరడిగొండ మార్చి 08(ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండలంలో సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉపసర్పంచ్ ఆడెపు రవి ఆధ్వర్యంలో జాబ్ మేళా ప్రాముఖ్యతను ఊరిలో గల యువకులతో కలిసి 105 మంది యువకుల పత్రాలను రిజిస్ట్రేషన్ చేయించారు. సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ యువకులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఇలాంటి ఉద్యోగ అవకాశాన్ని కల్పించడం యువకులకు ఎంతో ఉపయో గపడుతుందని ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కుమారి గ్రామపంచాయతీలో గల గాజిలీ, గాంధారి,కుప్టి,కుమారి గ్రామ యువకులకు తెలియజేశారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ముఖ్యంగా ఆదివాసి బీసీ ఎస్సీ ఇతర యువతి యువకుల అభివృద్ధి చెందాలనే సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, మార్చి 10వ తారీఖున జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో భారీ స్థాయిలో మెగా జాబు వేల నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలను పొందవలసిందిగా మండలంలోని కుమారి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ సూచించారు. కంపెనీల ద్వారా రెండు వేలకు పైగా ఉద్యోగాలను కల్పించనున్నట్లు తెలిపారు. వారి వారి చదువులను బట్టి ఉద్యోగాన్ని బట్టి స్థాయిని బట్టి ఇంటర్వ్యూలో వచ్చిన మార్కుల ఆధారంగా జీతభత్యాలు 13 వేల నుండి 40,000 వరకు ఉండనున్నట్లు తెలిపారు. ఇందులో కుమారి సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్, యూ. రాజు గౌడ్, సార్ల అనిల్,కొత్తపెల్లి రాజేశ్వర్, సాయి, జె అరవింద్, కమ్మరి సాయి, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్జీయూకేటీ - మ్యాట్‌విజ్ ఇంజన్యుటీ మధ్య అవగాహన ఒప్పందం



**బాసర, మార్చ్ 1 (ప్రజా జ్యోతి):** బాసర రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) మెటలర్జీ ఇంజనీరింగ్ విభాగం, హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న మ్యాట్‌విజ్ ఇంజన్యుటీ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య చారిత్రాత్మక ఒప్పందం కుదిరింది. వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎ. గోవర్ధన్ సమక్షంలో ఆదివార ఈ కార్యక్రమం నిర్వహించారు.

**ఒప్పంద పత్రాలపై సంతకాలు**

ఈ భాగస్వామ్య పత్రాలపై విశ్వవిద్యాలయ ఓయస్డి, పరిపాలన అధికారి ఆచార్య ఇ. మురళీధర్, మ్యాట్‌విజ్ ఇంజన్యుటీ సహ వ్యవస్థాపకుడు, ప్రధాన కార్యనిర్వహణ అధికారి జె. విష్ణుజిత్ రాథోడ్ సంతకాలు చేసి పత్రాలను మార్చుకున్నారు. మెటలర్జీ, మెటీరియల్స్ ఇంజనీరింగ్ రంగాలలో పరిశోధనలు ముమ్మరం చేయడం, నూతన సాంకేతిక ఆవిష్కరణలకు ఊతమివ్వడం ఈ ఒప్పంద ప్రధాన ఉద్దేశ్యం. విద్యార్థులకు క్షేత్రస్థాయిలో నైపుణ్య శిక్షణ కల్పించడంలో ఇరు సంస్థలు సమన్వయంతో పనిచేస్తాయి.

**మెటలర్జీ విభాగం ప్రత్యేకతలు - విభాగాధిపతి వివరణ**

మెటలర్జీ విభాగాధిపతి కిరణ్ కుమార్ అత్యం ఈ సందర్భంగా కీలక అంశాలను వెల్లడించారు దేశంలో అతి కొద్ది సంస్థల్లో మాత్రమే ఉన్న మెటలర్జీ విభాగం ఇక్కడ ఉండటం గర్వకారణం.నూటికి నూరు శాతం ఉద్యోగ అవకాశాలతో పాటు 'మేక్ ఇన్ ఇండియా' పథకం ద్వారా విద్యార్థులకు అపారమైన అవకాశాలు లభిస్తున్నాయి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు కృత్రిమ మేధలో ప్రత్యేక శిక్షణ అందించి వారిని నిపుణులుగా తీర్చిదిద్దుతాం. అసోసియేట్ డీన్లు డాక్టర్ ఎస్. విఠల్, శీలం శేఖర్, డాక్టర్ కె. మహేశ్, వివిధ విభాగాధిపతులు విద్యార్థులు మ్యాట్‌విజ్ ఇంజన్యుటీ తరపున సహ వ్యవస్థాపకుడు ఎం. వీరేశ్, ఉత్పత్తి అభివృద్ధి విభాగం అధిపతి ఎస్. రామ్ కిషన్ హాజరయ్యారు.

# సిరికొండలో తడి,పొడి చెత్త వేరుచేసే విధానం పై అవగాహన

**సిరికొండ, మార్చి 8, (ప్రజా జ్యోతి):** సిరికొండ మండల కేంద్రంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళి క 99 రోజుల ప్రణాళికలో భా గంగా ఆదివారం స్వచ్ఛత పరి శుభ్రత, తడి, పొడి చెత్తలను ఎలా వేరు చేయాలి అని సిరి కొండ మహిళ సంఘ సభ్యుల కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివిల్ పిఓ ఫణిందర్, ఎం పీ ఓ సంతోష్ కుమార్ మాట్లాడు తూ మహిళలకు తడి పొడి చెత్త వేరు చేసే విధానం వివ రించి ఇంటి పరిశుభ్రతలు ఎ లా కాపాడుకోవాలి అని, గ్రా మంలో గల రోడ్డుకు ఇరు వై పులా చెత్తాచెదారాలు, పెంట కుప్పలు ఉంటే అన్ని తొలగిం చి పరిశుభ్రంగా కన బడేటట్లు చేయాలని వివరించారు. ఈ



కార్యక్రమంలో సిరికొండ సర్పం చ్ బొడ్డు దత్తాత్రి, అమ్మ ఆద ర్శ పాఠశాల చైర్మన్ రాధాబా యి, వార్డ్ మెంబర్లు సందీప్, రామారావు, సురేష్, సంఘ స భ్యులు, గ్రామస్తులు పాల్గొ న్నారు.

# నిప్పు.. అడవికి ముప్పు



**బోథ్, మార్చి 8 (ప్రజా జ్యోతి):** నిప్పు వల్ల అడవికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని బోథ్ అటవీ క్షేత్ర అధికారి టి ప్రణయ్ ఆదివారం పేర్కొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోథ్ అటవీ రేంజ్ పరిధిలోని ప్రజలకు, రైతులకు, పశువుల కాపరులకు గ్రామస్థులకు అటవీ శాఖ తరపున విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా అటవీ ప్రాంతాలలో అటవీ సమీపంలోని వ్యవసాయ భూములలో ఎట్టి పరిస్థితుల్లోనూ మంటలు పెట్టవద్దు అని ప్రస్తుత వేసవి కాలంలో అటవీ అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది అని తెలిపారు. అలాగే పంట అవశేషాలను కాల్చడం, నిర్లక్ష్యంగా బీడీలు సిగరెట్లు కాల్చి పారేయడం మూలంగా మేత కోసం ఉద్దేశపూర్వకంగా మంటలు పెట్టడం వంటి కారణాల వల్ల అటవీ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయి అని తెలిపారు. అవి అటవీ సంపదకు, వన్యప్రాణులకు సమీప గ్రామాలకు తీవ్రమైన నష్టం కలిగిస్తాయని పేర్కొన్నారు. అంతేకాకుండా అటవీ ప్రాంతాల్లో మంటలు పెట్టడం భారత అటవీ చట్టం, 1927 ఇతర సంబంధిత చట్టాల ప్రకారం శిక్షార్హమైన నేరమని. అటవీ అగ్నిప్రమాదాలకు కారణమైన వ్యక్తులపై జరిమానాలు, నష్టపరిహారం వసూలు చేయడమే కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. అటవీ అగ్నిప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడానికి అటవీ శాఖ పలు ప్రోత్సాహకాలను ప్రకటించినట్లుగా తెలిపారు. అటవీ అగ్నిప్రమాదాలను అడ్డుకునే లేదా ఆర్పడంలో సహాయం చేసిన స్వచ్ఛంద సేవకులకు రూ.1000 నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. అటవీ అగ్నిప్రమాదాలపై సమయానికి సమాచారం అందించిన వ్యక్తులకు రూ.1000 నగదు బహుమతి అటవీ అగ్నిప్రమాదాలు తక్కువగా జరిగిన గ్రామాలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నట్లు చెప్పారు. అటవీ సమీపంలో పంట అవశేషాలను కాల్చవద్దు అని ఎక్కడైనా అటవీ మంటలు కనిపిస్తే వెంటనే అటవీ అధికారులకు సమాచారం ఇవ్వాలని అటవీ సిబ్బందికి సహకరించి అగ్నిప్రమాదాల నివారణలో భాగస్వామ్యం అవ్వాలని పలు సూచనలను సూచించారు. అటవీ అగ్నిప్రమాదాల ప్రమాదాల గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించండి. అటవులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజల సహకారంతోనే అటవీ అగ్నిప్రమాదాలను నివారించి ప్రకృతి సంపదను రక్షించవచ్చు. అటవీ అగ్నిప్రమాదాల సమాచారం కోసం ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్, బోథ్ ఫోన్ నంబర్: 8500074648 (ప్రణయ్ తొడిశెట్టి) అటవీ రేంజ్ అధికారి ని సంప్రదించాలని పేర్కొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

**నేరడిగొండ మార్చి 08( ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలంలోని శంక్రపూర్ గ్రామానికి చెందిన జాదవ్ శంకర్ కూతురు వివాహ వేడుక స్వగ్రామంలో ఘనంగా జరిగింది.ఈ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బద్దం పోతారెడ్డి, సద్దాం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న- సర్పంచ్



**నేరడిగొండ మార్చి 08(ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలం లోని లకం పూర్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా ఈ రోజు 3వ. రోజు లకం పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల రైతు వేదిక, మరియు అంగన్వాడీ, కేంద్రంలో పరిసరాల పరిశుభ్రత మరియు మరుగుదొడ్డు పారిశుధ్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామ సర్పంచ్ సెడమకి సుజాత గంగాధర్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాన్ని అమలు చేయడమే కాకుండా ఈ అమలును అధ్యయనం చేసి ప్రజా సేవకులను ప్రజాసేవలో పనిచేయడానికి సిద్ధం చేసే విద్యా విభాగం కూడా ప్రజా పరిపాలన అని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ సెడమకి సుజాత గంగాధర్ , ఉప సర్పంచ్, ఎంపీడీవో శేఖర్, పంచాయితీ సెక్రటరీ,వార్డ్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**నేరడిగొండ,మార్చి 8: (ప్రజాజ్యోతి ):** మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం నేరడిగొండ మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం సూపర్‌వైజర్ మంజుల నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా తమ ప్రతిభను చాటుతూ సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ఐసీడీఎస్ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. మహిళలకు ఎదురవుతున్న సమస్యలపై కూడా చర్చించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మ్యూజికల్ చైర్స్, రంగోలీ వంటి ఆటల పోటీలను నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో మహిళా దినోత్సవం



పాల్గొన్న మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 8, (ప్రజా జ్యోతి):** మహిళలు అన్ని రంగాలలో ముందుంటూ ఉన్నతమైన వి జయాలను అందుకోవాలని మాజీ మంత్రి జోగు రామన్న కోరారు.ఆదివారం మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా బి ఆర్ఎస్ పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినో త్సవ వేడుకల్లో మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అ నంతరం వారితో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపిం చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లా డుతూ మహిళలు అన్ని రం గా లలో ముందుంటూ విద్య, క్రీడా, రాజకీయం తదితర రం గాల్లో కూడా ఉన్నత స్థా యి లో రాణించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉంటూ మ హిళలు తమ హక్కులను సా ధించుకునే దిశగా కృషిచేయా లని పిలుపునిచ్చారు. ఈ కా ర్యక్రమంలో బి ఆర్ ఎస్ మహి ళ పట్టణ అధ్యక్షురాలు స్వ రూపారాణి, కష్టాల ప్రేమల, కరుణ, కౌన్సిలర్లు అంజలి రాజ్యలక్ష్మి, నాయకులు, సు రేఖ ఉమామహేశ్వరి తదితరు లు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రులు పేదలకు మంచి సేవలు అందించాలి





**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 8, (ప్రజా జ్యోతి):** ప్రైవేటు ఆసుపత్రి యజమా నులు పేదలకు తమ వంతు తోచినంత సహాయ సహకారా లు అందించి తక్కువ ఫీజుల తో వైద్య సేవలు అందించా లని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని భుక్తా పూర్ లో నూతనంగా ఏర్పా టు చేసిన డా. చంద్రికాస్ ఫెర్టి లిటీ (ఐవిఎఫ్), ల్యాప్రో స్కో పిక్ సెంటర్ ప్రారంభోత్సవంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరం చు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రా రంభించారు. ఈ సందర్భంగా సెంటర్ నిర్వాహకులు శ్రీకాంత్ రెడ్డి ని శాలువాతో సన్మానిం చారు. పిల్లలు లేని ఎంతో మందికి అధునాతన పద్ధతి ద్వారా సంతానాన్ని కలిగించే సేవలను అందించేందుకు ఏ ర్పాటుచేసిన ఈ హాస్పిటల్ భ వి ష్యత్తులో ఎంతోమందికి స హాయపడాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. శ్రీకాంత్ రెడ్డి వెంట మావల ఉప సర్పంచ్ కొత్తపెల్లి స్వప్నా అడెల్లు , మా జీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి , మాజీ కో-ఆప్షన్ రహీం ఖాన్, రెండ్లరాజన్న, రావుల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



## దత్తన్న కానుక ఆర్థిక సహా యం అందజేత

**సిరికొండ, మార్చి 8 (ప్రజా జ్యోతి):** సిరికొండ మండలం కేంద్రంలో ని బోయ వాడ కాలనీ లో ఆది వారం పేద కుటుంబం సంటి పోషన్న- నర్సుబాయిల కూ తురు లక్ష్మి -అశోక్ ల వివా హం కుల సాంప్రదాయ బద్ధం గా నిర్వహించారు. ఈ వివా హానికి హాజరైన సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి వధు వుకు దత్తన్న కానుక రూ ఐదు (5000)వేలు అందజేశారు. మహిళా దినోత్సవం రోజు నూతన వధువు కు కానుక అందించడం సంతోషంగా ఉందని, గర్విస్తున్నానని సిరి కొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ తో కల రాజు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## హెచ్ పి వి వ్యాక్సిన్ కేంద్రం ప్రారంభం

**బోథ్, మార్చి 8 (ప్రజా జ్యోతి):** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నునివారించడానికి ప్రవేశపెట్టిన హ్యూమన్ పాపిల్లోమా వైరస్ వ్యాక్సిన్ కేంద్రంను బోథ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సర్పంచ్ అన్నపూర్ణ ఆదివారం ప్రారంభించారు. కుర్మే అన్నపూర్ణ మాట్లాడుతూ 14 నుండి15 సంవత్సరాల బాలికలందరూ విధిగా ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని, ఈ వ్యాక్సిన్ వల్ల ఎటువంటి దుష్పరిణామాలు సంభవించవని చెప్పారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఉప సర్పంచ్ పుండ్రు విజయలక్ష్మి, బోథ్ సివిల్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ రవి సోనాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నవీన్ రెడ్డిడాక్టర్ మితిలేష్సూపర్వైజర్స్ కవిత, సంధ్య,ఏఎన్ఎంలు సుమంగళ,పావని ,మనోజ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే , నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ పర్యటన



**ఖానాపూర్ మార్చ్ 8 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ నియోజకవర్గం లోని పలు కార్యక్రమాల్లో శాసనసభ్యులు వెడుమ బొజ్జు పటేల్ నేడు సోమవారంపాల్గొన నున్నట్లు పిఆర్ఓ ఒక ప్రకటనలో తెలిపారు

ఉదయం 11 గంటలకు దస్తురాబాద్ మండలం బుట్టాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ చేస్తారని

ఉదయం 11 గంటల 30 నిమిషాలకు రేవోజీపేట గ్రామంలో గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ

మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు మున్యాల్ గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ అనంతరం మున్యాల్ తండ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ

మధ్యాహ్నం 1 గంటకు భూత్కూర్ గ్రామంలో వివో, అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేసి

మధ్యాహ్నం 1 గంట 30 నిమిషాలకు పేర్కపెల్లి గ్రామంలో స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి

మధ్యాహ్నం 2 గంటలకు అకొండపేట గ్రామంలో వివో బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ చేస్తారని పిఆర్ఓ తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేను నెరుగా కలవచ్చని తెలియజేశారు

## మున్సిపల్ మహిళా కార్మికు లకు సన్మానం



**ఆదిలాబాద్ టౌన్, మార్చి 8, (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినో త్సవం పురస్కరించుకొని అది లాబాద్ మున్సిపాలిటీ మహి ళా పారిశుద్ధ కార్మికులందరిని సన్మానించారు. అనంతరం కా ర్మికులందరూ కలిసి మున్సిప ల్ చైర్ పర్సన్ బండారి అనూ షని సన్మానించారు. అదిలా బాద్ మున్సిపాలిటీలో కొన సాగుతున్న 99 రోజుల ప్రణా ళికలో భాగంగా ఆదివారం ఇందిరా ప్రియదర్శిని స్టేడి యంలో మున్సిపల్ చైర్ పర్స న్ అనూష, కమిషనర్, ము న్సిపల్ సి బ్బంది అందరూ క లిసి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. స్టేడి యంలో వెలగని వీధి దీపాలు అన్నింటిని మున్సిపల్ చైర్ ప ర్సన్ ఆదేశాల మేరకు అప్పటి కప్పుడే మున్సిపల్ సిబ్బంది సహకారంతో కొత్తవి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మెప్మా సిబ్బంది, అధికారులు, ము న్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళా ఆరోగ్య రక్షణకు మరో ముందడుగు





**భైంసా ఏరియా ఆసుపత్రిలో ఎచ్ పి వి వ్యా క్సినేషన్**

**ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 8, (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినో త్సవం సందర్భంగా భైంసా ప ట్టణంలోని ఏరియా ఆసుపత్రి లో మహిళల ఆరోగ్య రక్షణకు కీలకమైన ఎచ్ పి వి (హ్యూ మన్ పాపి లోమా వైరస్) వ్యా క్సినేషన్ కార్యక్రమాన్ని ము థోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ మహిళల ఆరో గ్యం కాపాడటం ప్రభుత్వం అ త్యంత ప్రాధాన్యంగా తీసుకుం టోందని తెలిపారు.గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి మహిళలను రక్షించేందుకు ఎచ్ పి వి వ్యా క్సిన్ ఎంతో ఉపయోగ కరమ ని చెప్పారు. చిన్న వయస్సు బాలికలకు ఈ టీకా అందించ డం ద్వారా భవిష్యత్తులో క్యా న్సర్ ప్రమాదాన్ని గణనీయం గా తగ్గించవచ్చని పేర్కొన్నా రు.ప్రజలు ఆరోగ్యంపై అవగా హన పెంపొందించు కొని ప్రభు త్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న ఉచిత ఆరోగ్య సేవలను విని యోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మహిళల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోం దని ఆయన తెలిపారు. ఈ కా ర్యక్రమంలో వైద్యాధికారులు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజా ప్రతి నిధులు, మహిళలు పాల్గొన్నా రు. ప్రజలు అపోహలు పెట్టు కోకుండా తమ పిల్లలకు ఈ టీకాను వేయించుకోవాలని, ఆరోగ్యంపై అవగాహన పెం పొందించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో వైద్యాధికారులు, ఆ సుపత్రి మహిళా దినోత్సవం సందర్భంగా చేపట్టిన ఈ కార్య క్రమం మహిళల ఆరోగ్య రక్ష ణలో మరో కీలక అడుగుగా నిలిచింది."మహిళల ఆరోగ్యం బలంగా ఉంటేనే సమాజం బ లంగా ఉంటుంది" అని ఎమ్మె ల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.

# రైతుబంధు పథకాన్ని విమర్శించే నైతిక హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదు

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 8, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి దేశానికి వెన్నెముక అ యిన రైతులను అన్ని రంగా లలో అభివృద్ధి పర చాలన్న సంకల్పంతో ప్రారంభించిన రైతు బంధు పథకాన్ని విమ ర్శించే నైతిక హక్కు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం లేదని మాజీ మం త్రి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అ ధ్యక్షుడు జోగు రామన్న అ న్నారు. ఎన్నికల ముందు బూ టకపు హామీలు ఇచ్చి రైతుల ను మోసం చేయడమే కాకుం డా కొనుగోళ్లలో సైతం షరతు లు విధిస్తూ రైతులకు పూర్తి గా కాంగ్రెస్ ప్రభుత్వం అన్యా యం చేస్తుందని అన్నారు. స్థా నిక ఎమ్మెల్యే పాయల శంకర్ రైతుల పక్షాన నిలబడి రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు ఇవ్వ లేని పరిస్థితిలో కేంద్ర ప్రభు త్వం తో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని జోగు రామన్న డిమాండ్ చేశా రు. రైతుల పక్షాణ బిఆర్ఎస్ పార్టీ నిరసన ఆందోళన కార్య క్రమాలను చేపట్టి కేంద్ర ప్రభు త్వాల మెడలు వంచు తామ న్నారు.ఆదివారం బోరజ్ ఆకో లి గ్రామంలో రైతులకు మద్ద తుగా బి ఆర్ఎస్ పార్టీ ప్రతి రైతు కుటుంబాన్ని కలుస్తూ సంతకాల సేకరణ కార్యక్రమా న్ని చేపట్టింది. రైతులు ఎదు ర్కొంటున్న ఇబ్బందులను అ డిగి తెలుసుకుని వారికి అండ గా నిలుస్తామని హామీ ఇచ్చా రు. జోగు రామన్న మాట్లాడు తూ



రైతులు అధైర్య పడవద్దు అని రైతులకు న్యాయం జరి గేలా ప్రతి రైతు కుటుంబంతో సంతకాల సేకరణ చేపట్టి గవ ర్నర్ ను కలవడం జరుగుతుం దన్నారు. రానున్న అసెంబ్లీ స మావేశాల్లో రైతుబంధు నిధు లు విడుదల చేసేలా రైతు గ ళం అసెంబ్లీకి వినిపించేలా ముందుకు పోవడం జరుగు తుందని జోగు రామన్న పేర్కొ న్నారు. రైతులకు రావాల్సిన రైతుబంధు మూడు కిస్తీలను అందించేంత వరకు కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలపై నిరసన వ్య క్తం చేస్తామన్నారు. గత బి ఆ ర్ ఎస్ ప్రభుత్వంలో రైతు పం టలకు కొనుగోలు నుండి వారి కి సంక్షేమాన్ని అందించడమే కాకుండా రైతులకు ఇబ్బందులు లేకుండా పూర్తి బాధ్యతను బి ఆర్ఎస్ ప్రభుత్వం వంచిం దన్నారు.

## మార్చి-8 ని ఒక వేడుకగా కా దు ఒక పోరాట దినంగా మా ర్చుకుందాం

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 8, (ప్రజా జ్యోతి):** మార్చి 8ని ఒక వేడుకోగా కా కుండా ఒక పోరాట దినంగా మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జ్యోతి అన్నారు. టిపిటిఎఫ్ ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆ ధ్వర్యంలో స్థానిక డైట్ కళాశా ళలో అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా పిఓడబ్లు రాష్ట్ర) కార్యవర్గ స భ్యులు జ్యోతీహజిరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి న కార్యక్రమంలో జ్యోతి మా ట్లాడుతూ మార్చి 8 ని కోంత మంది వేడుకగా మార్చుకుం టున్నారని ఇది పూలతో భ హుమతులతో శుభాకాంక్షల తో ముగిసె రోజు కాదని శ్రా మిక మహిళలు తమ వీరోచి త పోరాట తెగువ ధైర్య సహ సాలతో శ్రమ దోపిడి అనిచివే తలకు వ్యతిరేఖంగా ఉధ్య మించి హక్కులు సాదించుకు న్న రోజు అని అనేకమంది మ హిళల త్యాగాల పలితమని అన్నారు. అదే స్పూర్తితో నేడు సమాజంలో జరుగుతున్న అన్నిరకాల అణిచి వేత అత్య చారాలు దోపిడికి వ్యతిరే ఖం గామహిళలు పోరాడాలని మ హిళ ఉద్యమం కేవలం సమస్యలను గుర్తించడంతో అగి పోవడం సరికాదని, అన్ని ర కాల సమస్య లపై మహిళలు ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు.




# మహిళల సాధికారతలేకుండా సమాజ అభివృద్ధి అసాధ్యం

**కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 8, (ప్రజా జ్యోతి):** మహిళల సాధికారత లేకుం డా సమాజ అభివృద్ధి అ సా ధ్యమని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి అన్నారు. అంతర్జా తీయ మహిళా దినోత్సవం మహిళల సాధికారత కు మా త్రమే కాకుండా వారి హక్కు లు, అవకాశాలపై సమాజం లో అవగాహన పెంచే సంద ర్భంగా నిలుస్తుందని అన్నా రు. ఆదివారం శ్రామిక అంత ర్జాతీయ మహిళా దినోత్సవా న్ని పురస్కరించుకుని ఆదివా సి మహిళ సంఘం (తుడుందె బ్బ) అను బంద సంఘాల ఆ ధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కొమురం భీం కాల నిలో నిర్వహించిన వేడుకల్లో అయన పాల్గొని ప్ర సంగించా రు. ముందుగా దేశానికి తమ సేవలను అందించిన సావిత్రి బాయి ఫులే, చాకలి ఐలమ్మ, మహా రాణి దుర్గావతి, రమా బాయి అంబెడ్కర్, గౌరీ లంకే శ్ వంటి మహిళా యోధుల చి త్ర పటాలకు పూలమాలలు అర్పించి అంజలి ఘ టించా రు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళల సాధికారత లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదని అ న్నారు. విద్యా, ఉపాధి, రాజ కీయాలు, శాస్త్రసాంకేతిక రం గాలు, క్రీడలు వంటి ప్రతి వి భాగంలో మహిళలు ప్రతిభ చాటుతూ దేశ ప్రగతిలో కీలక భాగ స్వాముల వుతున్నారని తెలిపారు. మహిళల ఆత్మ వి శ్వాసం, పట్టుదల, కష్టపడి ప ని చేసే తత్వం సమాజానికి స్పూర్తిగా నిలుస్తుందని అన్నా రు. తెలంగాణ రాష్ట్రంలో మ హిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని , మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలను బలో పేతం చేయడం, మహిళల సంక్షేమం కోసం వివిధ పథకా లు అమలు చేయడం జరుగు తోందన్నారు. ముఖ్యంగా మ హాలక్ష్మి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఆర్థిక భ రోసా కల్పించేందుకు ప్రభు త్వం కట్టుబడి ఉందని తెలిపా రు. శ్రీకాంత్ రెడ్డి వెంట మావ ల ఉప సర్పంచ్ కొత్త పెల్లి స్వ ప్న అడెల్లు , మాజీ ఎంపీపీ అ ట్ల గోవర్ధన్ రెడ్డి , మాజీ కో– ఆ ప్షన్ రహీం ఖాన్, రెండ్లరాజ న్న, రావుల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## గుడిహత్నూర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**గుడి హత్నూర్, మార్చి 8, (ప్రజా జ్యోతి):** బూత్ అసెంబ్లీ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీకి ఆ పార్టీ నా యకులు కార్యకర్తలు భారీ షాక్ ఇచ్చారు. ఆదివారం గుడిహత్నూర్ మండల కేంద్రం లోని శివ కళ్యాణ మండపం లో పార్టీలో చేరికల కార్యక్ర మంలో భాగంగా ఆదివారం గుడిహత్నూర్ మండల అధ్య క్షుడు కేంద్రే శివ ఆద్వర్యంలో గుడిహత్నూర్ బీఆర్ఎస్ ము ఖ్య నాయకులు, మాజీ స ర్పంచ్ సునీత రమేష్ జాదవ్, మాజీ ఉపసర్పంచ్ సిద్ధార్థ, మాధవ్ పటేల్, పర్లాద్, సంజు యువకులు అందరూ బిజెపి పార్టీలో చేరారు. వారికి అది లాబాద్ జిల్లా పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు పతంగే బ్ర హ్మానంద్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. క్షేత్ర స్థా యిలో బిజెపి పార్టీని బలోపే తం చేయాలని, రాబోయే జె డ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలుపు ది శగా ప్రతి ఒక్కరూ పని చేయా లని కోరారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు రైల్వే బోర్డ్ సభ్యులు గణేష్ పటేల్, అది లాబాద్ జిల్లా అధికార ప్రతిని ధి డాక్టర్ లక్ష్మణ్, మాజీ జెడ్పి టిసి రాజు,గుడిహత్నూర్ మా జీ ఎంపీపీ నాగర్గోజే భరత్, కో వా జిల్పత్, బొడ్కే జగన్, సం బాజి, చాటే శైలేందర్, మహే ష్, సీనియర్ నాయకులు వా మన్ పటేల్, ఆడే సునీల్, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.